నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...

TMEDIA

11వ వార్షికోత్సవం 2016 - 2026

మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 323
పేజీలు : 3
శనివారం 27.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## సుచరిత ఇళ్లపై ఏసీబీ రైడ్స్..

- 50 కోట్ల అక్రమాస్తులు సీజ్!



**టీ మీడియా, జూన్ 26, హైదరాబాద్ బ్యూరో :** లంచం కేసులో దొరికిపోయి ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ మాజీ తహసీల్దార్ తుమ్మకొమ్మ సుచరిత అక్రమాస్తుల సామ్రాజ్యాన్ని అవినీతి నిరోధక శాఖఅధికారులు బద్దలు కొట్టారు. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే పక్కా సమాచారంతో గురువారం ఏకకాలంలో ఆమె నివాసంతో పాటు బంధువులు, బినామీల ఇళ్లపై ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేశారు.

### మార్కెట్ విలువ 50 కోట్లకు పైనే!

అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లు, ఆస్తుల ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ 5,05,52,465 గా నిర్ధారించారు. అయితే బహిరంగ మార్కెట్‌లో వీటి అసలు విలువ 50 కోట్లకు పైనే ఉంటుందని ఏసీబీ వర్గాలు భావిస్తున్నాయి. సిద్దిపేట జిల్లా మార్కూక్ మండలం దామరకుంటలో 2 ఎకరాల 17 గుంటల విలువైన వ్యవసాయ భూమిని అధికారులు గుర్తించారు. హైదరాబాద్‌లోని పలు కీలక ప్రాంతాల్లో 3 విలాసవంతమైన ఫ్లాట్లు, అలాగే కీసర, ఖానామెట్ ప్రాంతాల్లో రెండు ఖరీదైన నివాస స్థలాల (ఓపెన్ ప్లాట్లు) డాక్యుమెంట్లను కనుగొన్నారు.

# ఎస్ఐఆర్‌కు ఏడాది పూర్తి

# 6 కోట్ల ఓట్లు తొలగింపు

## బిహార్‌లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం



**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్?ఐఆర్?) ప్రక్రియకు ఏడాది పూర్తయింది. ఈ ప్రక్షాళనలో భాగంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 6 కోట్ల మంది ఓటర్ల పేర్లను ఎన్నికల సంఘం తొలగించింది. ఈ భారీ తొలగింపులపై ప్రతిపక్షాలు, ఎన్నికల సంఘం మధ్య తీవ్ర మాటల యుద్ధం నడుస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో మూడో దశ ప్రక్షాళన కొనసాగుతోంది.

### బిహార్‌లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం

గత ఏడాది జూన్ 24న బిహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైంది. బిహార్‌లో ఈ ప్రక్రియ ద్వారా ఏకంగా 65 లక్షల ఓట్లను తొలగించారు. అయితే, పత్రాలు లేవన్న నెపంతో, అధికార బీజేపీకి మేలు చేసేందుకే ఎన్నికల సంఘం ఈ చర్యలకు పాల్పడుతోందని ప్రతిపక్షాలు, సామాజిక కార్యకర్తలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. కానీ, ఈ ఏడాది మార్చిలో సుప్రీంకోర్టు ఏకగ్రీవ తీర్పుతో ఎన్నికల సంఘం చేపట్టిన ఈ రివిజన్ ప్రక్రియ రాజ్యాంగబద్ధమైనదేనని స్పష్టం చేసింది. అయితే, ఈ ఓట్ల తొలగింపు ప్రభావం సంక్షేమ పథకాలపై కూడా పడుతోంది. బంగాల్, బిహార్ రాష్ట్ర ప్రభుత్వాలు ఓటర్ల డేటాను సామాజిక భద్రతతో అనుసంధానం చేయడంతో, ఓటు హక్కు కోల్పోయిన వారు ఇప్పుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు కూడా దూరమవుతున్నారు.

### ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యాంశాల్లో ఎస్?ఐఆర్

ఈ భారీ ప్రక్షాళన కార్యక్రమం ప్రాముఖ్యతను గుర్తిస్తూ, దీనిని ఎన్?సీఈఆర్?టీ సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాల్లో కూడా చేర్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హులను తొలగించడమే ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని అందులో వివరించారు. ఇక గత ఏడాది అక్టోబరు 27న ఉత్తర్‌ప్రదేశ్, బంగాల్, తమిళనాడు సహా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రెండో దశ ప్రారంభమైంది. దీని ద్వారా ఈ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాను ఏకంగా 10.2 శాతం మేర కుదించారు. ప్రక్షాళనకు ముందు 50.99 కోట్లుగా ఉన్న ఓటర్ల సంఖ్య 45.81 కోట్లకు పడిపోయింది. అంటే 5.18 కోట్లకు పైగా పేర్లను తొలగించారు. ఇందులో మరణించిన 66,88,000 మంది పేర్లను జాబితా నుంచి తీసేశారు. అత్యధికంగా యూపీలో 25.47 లక్షలు, బంగాల్‌లో 24.16 లక్షల మంది చనిపోయిన వారి ఓట్లను తొలగించారు. అభ్యంతరాల స్వీకరణ తర్వాత మరో 63.16 లక్షల పేర్లను డిలీట్ చేశారు.ప్రస్తుతం (ఎస్?ఐఆర్?) ప్రక్రియ మూడో దశకు



చేరుకుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో మే 14న మూడో దశ సవరణ ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఏకంగా 36.73 కోట్ల మంది ఓటర్ల జాబితాలను ఎన్నికల సంఘం నిశితంగా పరిశీలిస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి ఈ మూడో దశ సవరణ ప్రక్రియ పూర్తిగా ముగియనుంది.

### యావత్ దేశాన్ని కుదిపేసిన వివాదం

బంగాల్‌లోని మాల్దాలో ఎస్ఐఆర్ విధుల్లో పాల్గొన్న ఏడుగురు న్యాయాధికారులను నిర్బంధించిన ఘటన అప్పట్లో యావత్ దేశాన్ని కుదిపేసింది. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగించడాన్ని నిరసిస్తూ ఆందోళనకారులు ఈ చర్యకు దిగారు. మొదట న్యాయాధికారులతో సమావేశం కావాలని నిరసనకారులు కోరగా, అందుకు అనుమతి నిరాకరించడంతో అధికారులను నిర్బంధించారు. సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత అక్కడికి చేరుకొని జ్యుడీషియల్ అధికారులను నిర్బంధం నుంచి విడిపించారు. అడ్డుకున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.ఈ విషయంపై దేశ అత్యున్నత న్యాయస్థానం సైతం మండిపడింది. ఇది దురదృష్టకర పరిణామమని ఆవేదన వ్యక్తం చేసింది. దీన్ని ఉద్దేశపూర్వకంగా చేసిన దాడిగా పేర్కొంది. బంగాల్‌లో శాంతిభద్రతలు పూర్తిగా కుప్పకూలాయని వ్యాఖ్యానించింది. ముగ్గురు మహిళలు సహా ఏడుగురు న్యాయాధికారులను కొన్ని అసాంఘిక శక్తులు నిర్బంధించాయని, ఆ రోజు అర్ధరాత్రి వరకు తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షించాల్సి వచ్చిందని స్వయంగా సీజేఐ వెల్లడించారు.

# ఇరాన్‌తో బలమైన స్థితిలో చర్చలు

- అమెరికా రైతులకు కొత్త మార్కెట్: ట్రంప్

**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌తో జరుగుతున్న చర్చలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అమెరికా అత్యంత బలమైన స్థితిలో ఉండి ఇరాన్‌తో చర్చలు జరుపుతోందని ఆయన తెలిపారు. ఇరాన్‌పై అమెరికా తీసుకున్న చర్యల వల్లే ఇప్పుడు చర్చల్లో తమకు పైచేయి లభించిందని పేర్కొన్నారు. శ్వేతసౌధంలో అమెరికా రైతుల కోసం నిర్వహించిన "రోజ్ గార్డెన్ క్లబ్ డిన్నర్" కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇరాన్‌తో ఒప్పందం కుదిరే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని ట్రంప్ వెల్లడించారు. వాషింగ్టన్‌తో ఒప్పందం చేసుకునేందుకు టెహ్రాన్ ఆసక్తి చూపుతోందని ఆయన అన్నారు. ఇరాన్ అణు కార్యక్రమంపై ఉన్న ఆందోళనల కారణంగానే ఆ దేశంపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఆ చర్యల ఫలితంగానే ఇప్పుడు చర్చల టేబుల్ వద్ద అమెరికా పూర్తి ఆధిపత్యంతో, మరింత బలమైన స్థితిలో ఉందని స్పష్టం చేశారు. అలాగే ఇరాన్‌ను తాము తీ ( వ ం గా



దెబ్బతీశామని ట్రంప్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం చర్చల్లో అమెరికా ప్రయోజనాలు కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. భవిష్యత్తులో ఇరాన్‌తో ఒప్పందం కుదిరితే అది అమెరికాకు అనుకూలంగా ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**వ్యవసాయ ఉత్పత్తులకు కొత్త మార్కెట్**

ఈ సందర్భంగా అమెరికా రైతులకు సంబంధించి ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. త్వరలో ఇరాన్ అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు కొత్త మార్కెట్ గా మారబోతోందని చెప్పారు. ఇరాన్ ప్రస్తుతం ఆహార సమస్యలను ఎదుర్కొంటోందని పేర్కొంటూ, ఆ దేశానికి గోధుమలు, మొక్కజొన్న, సోయాబీన్స్ వంటి వ్యవసాయ ఉత్పత్తులను పెద్దఎత్తున ఎగుమతి చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని, ఇది అమెరికా రైతులకు భారీగా ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉందని అన్నారు.అయితే ఇరాన్‌కు నేరుగా నగదు ఇవ్వబోమని ట్రంప్ స్పష్టం చేశారు. ఒప్పందంలో భాగంగా విడుదలయ్యే ఇరాన్ నిధులను అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకే వినియోగిస్తామని తెలిపారు. దీంతో అమెరికా రైతులకు ఆదాయం పెరగడంతో పాటు ఇరాన్ ప్రజలకు అవసరమైన ఆహారం అందుతుందని చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇరాన్‌కు చెందిన స్తంభింపజేసిన ఆస్తులు విడుదలైనా, ఆ నిధులు అమెరికా రైతులను మరింత సంపన్నులను చేయడంతో పాటు ఇరాన్ ప్రజలకు ఆహారం అందించేందుకు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.

**ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఇరాన్?**

అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. అమెరికా చెబుతున్నట్లు ఇరాన్ ఆస్తులను అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు వినియోగిస్తామన్న వాదన పూర్తిగా అసత్యమని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ బాఘర్ గలీబాఫ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన స్పందించారు.

ఇదిలా ఉండగా హర్మూజ్ జలసంధి పరిస్థితిపై కూడా ట్రంప్ వివరణ ఇచ్చారు. ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన ఈ జలసంధి పూర్తిగా తెరిచే ఉందని, అక్కడ అన్ని కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఒక్కరోజులోనే హర్మూజ్ జలసంధి గుండా సుమారు 19 మిలియన్ బ్యారెళ్ల చమురు రవాణా జరిగిందని చెప్పారు. ఇది ఆ జలసంధి చరిత్రలోనే అత్యధికమని ట్రంప్ వెల్లడించారు. మొత్తంగా చూస్తే, ఇరాన్‌తో చర్చల్లో అమెరికా బలమైన స్థితిలో ఉందని ట్రంప్ ప్రకటిస్తుండగా, మరోవైపు తమ ఆస్తుల వినియోగంపై అమెరికా చేస్తున్న వ్యాఖ్యలను ఇరాన్ తీవ్రంగా ఖండిస్తోంది.

## కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



**టీ మీడియా, జూన్ 26, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం నూతన ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎస్‌గా కొనసాగుతున్న రామకృష్ణారావు ఈనెల 30న పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో సంజయ్ జాజును ప్రభుత్వం నియమించింది.

### రాష్ట్రానికి పంపుతూ కేంద్రం నిర్ణయం

కేంద్ర సర్వీసులో ఈశాన్య ప్రాంత అభివృద్ధి కార్యదర్శిగా పని చేస్తున్న సంజయ్ జాజును తెలంగాణ రాష్ట్రానికి పంపుతూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రధాన కార్యదర్శి పోస్టుకు సంజయ్ జాజుతో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ పేరును కూడా సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. చివరికి సంజయ్ జాజు వైపే ఆయన మొగ్గు చూపారు.

### 2014 నుంచి కేంద్ర సర్వీసులో

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంజయ్ జాజును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు, కేంద్ర సర్వీసు నుంచి ఇటీవలే తెలంగాణ క్యాడర్‌కు తిరిగి వచ్చారు. ప్రారంభంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లోని విజయవాడ సబ్ కలెక్టర్‌గా, పశ్చిమగోదావరి కలెక్టర్‌గా, హైదరాబాద్ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్‌గా, కమిషనర్‌గా పని చేశారు. 2014 నుంచి కేంద్ర సర్వీసులో ఉన్నారు. సంజయ్ జాజు 2029 ఫిబ్రవరి వరకు సర్వీసులో ఉండనున్నారు.

**సంజయ్ జాజుకు అదనపు బాధ్యతలు**

పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక సీఎస్‌గా సంజయ్ జాజుకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. సీఎంవోలోని స్పీడ్ విభాగం సీఈవోగా, పరిశ్రమలు-పెట్టుబడుల విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సంజయ్ జాజుకు అదనపు బాధ్యతలు అప్పగించనున్నారు. కాగా సీఎస్‌గా పదవీ విరమణ చేయనున్న కె.రామకృష్ణా రావును ముఖ్యమంత్రి సలహాదారుడిగా నియమించనున్నారు.

### 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

మరోవైపు రాష్ట్రంలో 13 మంది ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. చేనేత హస్తకళల ప్రత్యేక కార్యదర్శిగా సవ్యసాచి ఘోష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎం ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్ నియామకమయ్యారు. విపత్తు నిర్వహణ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియామకం కాగా, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అటవీ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజా రామయ్యర్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా రఘునందన్‌రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. జీఏడీ (పొలిటికల్) ముఖ్య కార్యదర్శిగా అహ్మద్ నదీమ్, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్‌గా కె.చంద్రకళ, చేనేత, హస్తకళల జాయింట్ సెక్రటరీగా కాత్యాయనీ దేవి, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈవోగా బి.అజిత్ రెడ్డి, టీజీ రెడ్కో వీసీఎండీగా ముషారఫ్ అలీ ఫారుఖీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శిగా కె.గంగాధర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌గా టి.వెంకన్న, పర్యాటక శాఖ డైరెక్టర్‌గా కె.విద్యాసాగర్ నియమితులయ్యారు.

## ఏఐ పునాదులను పటిష్టం చేద్దాం!

- భారత్-యూఎస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్ణయం

**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** భారత్, అమెరికా సంబంధాలలో కీలక పరిణామం జరిగింది. ఇరు దేశాల వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే ప్రయత్నంలో భాగంగా భారత్, అమెరికాలు ఒక రహస్య రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ మీటింగ్‌లో ఇరు దేశాల సీనియర్ ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక నాయకులు పాల్గొని ఏఐ, సెమీకండక్టర్ సరఫరా గొలుసులు, కీలక ఖనిజాల రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సమావేశంలో కలిసికట్టుగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దామని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ

మిగతా 3లో..

## బొగ్గు లారీని ఢీకొన్న వ్యాన్

- అక్కడికక్కడే ఏడుగురు మృతి



**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** ఝార్ఖండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గుతో వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న ప్రయాణికుల వ్యానును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్స కోసం రాంచీకి తరలించారు. ఈ ప్రమాదంతో ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. మృతులంతా బ్యాండ్, తాషా బృందానికి చెందిన కళాకారులేనని పోలీసులు తెలిపారు.ఈ ప్రమాదం గురువారం అర్ధరాత్రి సమయంలో రామ్‌గఢ్ జిల్లాలోని రజరప్ప పోలీస్‌స్టేషన్ పరిధిలో లారి-బర్లాంగ్ సమీపంలోని రామ్‌గఢ్-బొకారో జాతీయ రహదారి (ఎన్‌హెచ్-23)పై జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా దెబ్బతిన్న వ్యానులో చిక్కుకున్న వారిని బయటకు తీసి రామ్‌గఢ్ సదర్ ఆస్పత్రికి తరలించారు. అయితే వారిలో ఏడుగురు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరొకరి పరిస్థితి

మిగతా 3లో..


టీ మీడియా తెలుగు డిజిటల్

11వ వార్షికోత్సవం ప్రత్యేక ఆఫర్

TMEDIA బ్రేకింగ్

"ప్రాణాలు కాపాడే దేవుళ్లకు – మా కలం సెల్యూట్"

నిన్ను బతికించిన చేతులకు– మా హృదయపూర్వక వందనం

జులై 1 – డాక్టర్స్ డే శుభాకాంక్షల ప్రకటనలపై

భారీ రాయితీ!

డాక్టర్స్ డే 2026

మీ కృతజ్ఞతకు మా వేదిక

టీ మీడియా 11వ వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్స్ డే శుభాకాంక్షల యాడ్స్‌పై భారీ డిస్కౌంట్. హాస్పిటల్ ఓనర్, డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ కాలేజ్, ఫార్మా కంపెనీ, డయాగ్నస్టిక్ సెంటర్ – మీ డాక్టర్లకు, మీ హాస్పిటల్‌కు ఘనంగా శుభాకాంక్షలు చెప్పండి.

మీ కృతజ్ఞతను 2 జిల్లాలకే కాదు, 33 జిల్లాలకు చేరవేద్దాం.

11వ యానివర్సరీ స్పెషల్ రేట్లు – డాక్టర్స్ డే ఎడిషన్

| సైజ్ | రెగ్యులర్ రేట్ | డాక్టర్స్ డే ఆఫర్ | సైజ్ వివరము |
|---|---|---|---|
| ఫుల్ పేజీ | ~~₹15,000~~ | ₹6,000 మాత్రమే | 12" x 18" – 60% తగ్గింపు |
| 1/2 పేజీ | ~~₹8,500~~ | ₹3,500 మాత్రమే | 12" x 9" – 59% తగ్గింపు |
| 1/4 పేజీ | ~~₹4,500~~ | ₹2,000 మాత్రమే | 6" x 9" – 55% తగ్గింపు |

బోనస్ ఆఫర్లు:

1. ఉచిత డిజైన్: డాక్టర్ ఫోటో + హాస్పిటల్ లోగో + 25 పదాల శుభాకాంక్ష సందేశం ఉచితంగా డిజైన్ చేస్తాం.
2. ఉచిత డిజిటల్ కవరేజ్: ప్రింట్ యాడ్‌తో పాటు టీ మీడియా వెబ్‌సైట్ + WhatsApp ఛానెల్‌లో పోస్ట్ ఉచితం.
3. మల్టీ డాక్టర్ ప్యాక్: ఒకే హాస్పిటల్‌లో 5+ డాక్టర్లకు విడివిడి 1/4 పేజీలు తీసుకుంటే అదనంగా 10% తగ్గింపు.

ప్రచురణ తేదీ: జులై 1 డాక్టర్స్ డే ప్రత్యేక సంచిక

బుకింగ్ కోసం సంప్రదించండి: 89197 10365 | 73829 90365 | 85004 59365

T MEDIA తెలుగు డిజిటల్ NEWS | VIEWS | ENTERTAINMENT

11 YEARS

టీ మీడియా తెలుగు డిజిటల్ – 11 ఏళ్లు నిజం, 11వ ఏడాది కృతజ్ఞతలు.

కార్యాలయం: ఖమ్మం, తెలంగాణ

www.teemedia.in

# 20 ఏళ్ల కల నెరవేర్చిన సీఎం చంద్రబాబు

- **ఉద్యోగ సంఘాల హర్షం**




**టీ మీడియా , జూన్ 26, అమరావతి బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయాలతో ఉద్యోగుల ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొందని 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఫోరం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, ఉద్యోగుల చిరకాల వాంఛలను తీరుస్తూ క్యాబినెట్ సమావేశంలో సంచలన నిర్ణయాలు తీసుకోవడంపై ఫోరం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో కృతజ్ఞత సభను నిర్వహించారు. 20 ఏళ్ల తమ కలను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిన ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్‌కు ఈ సందర్భంగా ఘన సన్మానం చేశారు.

మానవతా దృక్పథంతో

2004 కంటే ముందు నోటిఫికేషన్ వెలువడి, కేవలం పరిపాలనాపరమైన జాప్యం వల్ల 2004 తర్వాత విధుల్లో చేరిన 11,000 మందికి పాత పెన్షన్ వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని ఉద్యోగ సంఘాల నేతలు అన్నారు. తద్వారా 2003 డీఎస్సీకి చెందిన 8 వేల మంది ఉపాధ్యాయులకు, 2 వేల మంది పోలీసులకు, మరో వెయ్యి మంది ఎన్జీవోలు, గెజిటెడ్ అధికారులకు గొప్ప మేలు జరిగిందన్నారు. 20 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిష్కరించిందన్నారు. గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎనిమిది వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం శుభపరిణామంగా అభివర్ణించారు.

**టేబుల్ ఐటమ్?గా చేర్చి**

9, 10 షెడ్యూల్ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 40 వేల మంది ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 ఏళ్లకు పెంచడం వారికి భరోసానిచ్చిందన్నారు. క్యాబినెట్ ఎజెండాలో ఇప్పటికే 87 అంశాలు ఉన్నప్పటికీ, ఉద్యోగుల విన్నపం మేరకు 88వ అంశంగా 'టేబుల్ ఐటమ్'గా చేర్చి కేవలం గంట వ్యవధిలోనే దీనికి ఆమోదం తెలపడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు.గత మూడేళ్లుగా పెండిగ్?లో ఉన్న 8 వేల మంది కాంట్రాక్ట్? ఉద్యోగులు రెగ్యులర్ అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వానికి చెందిన గురుకుల పాఠశాలలు, రాజ, రా మైనార్టీ పాఠశాలల ఉద్యోగులు, 9,10 షెడ్యూల్?లో ఉన్న దాదాపు 40 వేల మంది ఉద్యోగులకి పదవి విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పొడిగించారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం 2004 కంటే ముందే సర్వీస్? పెన్షన్?కు నోటీఫై అయ్యాం. కానీ కేవలం పరిపాలనా పరమైన జాప్యం వల్ల 2004 తర్వాత విధుల్లో చేరిన 11,000 మందికి పాత పెన్షన్ వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం. మాకు మిగతా ఉద్యోగులతో పాటే పెన్షన్? ఇవ్వండి అని గత 20 సంవత్సరాలుగా అడుగుతున్నాం ఇన్ని రోజులకి టేబుల్? ఐటమ్?గా క్యాబినెట్? అప్రూవల్? తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాం.- విద్యాసాగర్, ఏపీ ఎన్జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు గట్టిగా శ్రమిస్తోంది. చంద్రబాబు విజన్, పవన్ కల్యాణ్ ఆశయాలు కలిసి ఏపీని మళ్లీ అభివృద్ధి బాట పట్టించడమే లక్ష్యంగా ఈ ప్రయాణం సాగుతోంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సాగుతున్న పాలన రాష్ట్ర భవిష్యత్తుకు ఒక దిక్సూచిగా నిలుస్తోంది.



## సీక్రెట్ డ్రగ్ పార్టీలు

- **గంజాయి స్థానంలో సింథటిక్**

**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** దేశంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. రోజుకో డ్రగ్స్ కల్చర్‌ను మాఫియా పరిచయం చేస్తోంది. ఈ క్రమంలోనే యువతను సరికొత్తగా ఆకర్షించేందుకు '4.20 పి.ఎం. ' సీక్రెట్ డ్రగ్ పార్టీల సంస్కృతిని మాఫియా పరిచయం చేసింది. '4.20 పి.ఎం. ' సీక్రెట్ డ్రగ్ పార్టీలు ప్రస్తుతం కేరళలో అధికంగా జరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా '4.20 పి.ఎం. ' పార్టీలు జరుగుతున్న అధికారులు అనుమానిస్తున్నారు. ఈ పార్టీలు ఇప్పుడు యాంటీ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు పెను సవాల్‌గా మారాయి. ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారంతో నిఘా తీవ్రం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఈ సమస్య అంచనాలకు మించి తీవ్రంగా ఉందని అధికారులు భావిస్తున్నారు. దీనికి తోడు ఈ పార్టీల్లో గంజాయికి బదులుగా అత్యంత ప్రమాదకరమైన సింథటిక్ నార్కోటిక్స్ ను వినియోగించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. '4.20 పి.ఎం. ' సీక్రెట్ డ్రగ్ పార్టీ అంటే ఏమిటి? ఈ సంస్కృతి ఎక్కడి వచ్చింది? జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం వేళ ప్రత్యేక కథనం.దశాబ్దాల క్రితం అమెరికాలోని కాలిఫోర్నియాలో గంజాయి వినియోగదారులు గ్రూపులుగా ఏర్పడటానికి వాడిన అంతర్జాతీయ కోడ్ ఈ "4.20". కాలక్రమేణా ఇది ఇప్పుడు కేరళలోని డ్రగ్ నెట్‌వర్క్‌లకు ప్రధాన ఆయుధంగా మారింది. ప్రస్తుతం కేరళలో ఈ కోడ్ ఆధారంగా ప్రత్యేక సోషల్ మీడియా గ్రూపులు, ఎన్‌క్రిప్టెడ్ చాట్ రూమ్‌లు నడుస్తున్నాయి. మీ పిల్లలు, స్నేహితులు లేదా తెలిసిన వారి సోషల్ మీడియా ప్రొఫైల్స్, బయోలు లేదా వాట్సాప్ స్టేటస్‌లలో 4.20 అనే సంఖ్యలు కనిపిస్తే వెంటనే అలర్ట్ అవ్వాలని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అది కేవలం నంబర్ కాదని, వారు ప్రమాదకరమైన డ్రగ్స్ ముఠాల ఉచ్చులో పడ్డారనడానికి అదొక స్పష్టమైన సంకేతమని అంటున్నారు. ఈ గ్రూపుల ద్వారానే రహస్య ప్రాంతాల్లో ప్రైవేట్ రేవ్ పార్టీలను ప్లాన్ చేస్తుంటారని అధికారులు హెచ్చరిస్తున్నారు.

### ప్రధాన టార్గెట్ వారే

ఈ రహస్య డ్రగ్ మాఫియా మురికివాడలు లేదా సామాన్య ప్రజలు ఉండే ప్రాంతాలను కాకుండా సమాజంలో ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులుండే క్యాంపస్‌లను, ఐటీ కారిడార్లను ఈ మాఫియా టార్గెట్ చేసింది. కేరళలోని దక్షిణ జిల్లాల్లో ఉన్న కొన్ని ప్రముఖ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీ హాస్టళ్లలో ఈ '4.20' నెట్‌వర్క్‌లు గుట్టుచప్పుడు కాకుండా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మెడికల్ ఇంటర్న్‌షిప్‌లు, కఠినమైన పరీక్షల సమయంలో నిద్ర రాకుండా ఉండటానికి, ఏకాగ్రత, పనితీరు పెరుగుతుందనే తప్పుడు ప్రచారాలను నమ్మి విద్యార్థులు ఈ సింథటిక్ డ్రగ్స్ వైపు ఆకర్షితులవుతున్నారు. కాలేజీ హాస్టళ్లలో నిఘా పెరగడంతో, నగర శివార్లలోని రిసార్టులు, ప్రైవేట్ హోమ్‌స్టేలను వీకెండ్స్‌లో అద్దెకు తీసుకుని, ఎవరికీ అనుమానం రాకుండా 4.20 పి.ఎం. ప్రైవేట్ పార్టీలు చేసుకుంటున్నట్లు కేరళ పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

### గంజాయి స్థానంలో ఎండమా వచ్చింది- కారణం ఇదే!

డ్రగ్ స్మగ్లర్లు ఇప్పుడు గంజాయి అమ్మడం తగ్గించేశారు. ఎందుకంటే గంజాయి రవాణాలో త్వరగా దొరికిపోయే అవకాశం ఉంది. అందుకే గంజాయి స్థానంలో మరింత ప్రాణాంతకమైన సింథటిక్ డ్రగ్స్ అమ్మడం మొదలుపెట్టారని సీనియర్ ఎక్సైజ్ అధికారులు 'ఈటీవీ భారత్'కు చెప్పారు. సింథటిక్ డ్రగ్ చిన్న చిన్న టాబ్లెట్లు, పౌడర్, క్రిస్టల్ రూపంలో ఉంటుంది. జేబులోనో, వాలెట్‌లోనో పెట్టి సులభంగా రవాణా చేయవచ్చు. దేశంలో చాలాచోట్లు ఈ డ్రగ్ చలామణి అవుతోంది. దీని ధర కూడా చాలా ఎక్కువ ఉంటుంది. ఒక్క కేరళ మార్కెట్‌లోనే కేవలం 10 గ్రాముల సింథటిక్ డ్రగ్ ధర కనీసం ?3,000 పలుకుతోంది. పోలీసులు దొరకకుండా ఉండటానికి వీటికి ఆడమ్, బీన్స్, బిస్కెట్, పీస్, ఎక్స్, క్రిస్టల్, ఐస్, స్పీడ్ వంటి రకరకాల పేర్లను మాఫియా పెట్టారు. సాధారణ గంజాయి మత్తు కొద్ది గంటలు ఉంటే, ఈ సింథటిక్ మత్తు ఏకంగా 12 నుంచి 16 గంటల పాటు మెదడును మొద్దుబార్చేస్తుంది. దీనికి తోడు, ఇటీవల థాయిలాండ్ వంటి విదేశాల నుంచి ల్యాబ్‌లలో ప్రత్యేకంగా పండించే 'హైడ్రోపోనిక్ గంజాయి' వినియోగం కూడా కేరళలో కలకలం రేపుతోంది. దీని ధర సాధారణ గంజాయి కంటే వంద రెట్లు ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.డ్రగ్స్ వాడటం యువత ఫ్యాషన్ అనుకుని భ్రమపడుతున్నారని. సింథటిక్ డ్రగ్స్ శరీరంలోకి వెళ్తే తిరిగి కోలుకోవడం అసాధ్యమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. తిరువనంతపురంలోని ఒక మెడికల్ కాలేజీ హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న సీనియర్ డాక్టర్ ఈటీవీ భారత్?తో మాట్లాడుతూ, తెల్లవారుజామున విద్యార్థులు అనుమానాస్పదంగా మాదకద్రవ్యాలు వాడుతున్నట్లు గమనించడంతో పోలీసులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.

సింథటిక్ డ్రగ్ అత్యంత ప్రాణాంతకమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది తీసుకోగానే నరాల వ్యవస్థ విపరీతంగా ఉత్తేజితమవుతుంది. గుండె వేగం, శరీర ఉష్ణోగ్రత, బీపీ విపరీతంగా పెరిగిపోయి బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంది. దీర్ఘకాలికంగా వాడితే తీవ్రమైన డిప్రెషన్, యాంగ్జయిటీ, ఊహాజనిత భయాలు కలుగుతాయి. దీనివల్ల వారు విపరీతమైన హింసకు దిగడం, ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుంది. ఈ డ్రగ్స్‌లోని రసాయనాల వల్ల నోట్లోని లాలాజలం ఆరిపోయి, దంతాల చిగుళ్లు కుళ్ళిపోతాయి. పళ్లు పూర్తిగా ఊడిపోయి, నోటి క్యాన్సర్ బారిన పడొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### స్మగ్లింగ్ కోసం హైటెక్ ఎత్తుగడలు


ఒకప్పుడు డ్రగ్స్ అమ్మేవాడు వీధుల్లో కనిపించేవాడు, కానీ ఇప్పుడు డ్రగ్స్ సప్లై పూర్తిగా డిజిటలైజ్ అయిపోయింది. డార్క్ వెబ్, టెలిగ్రామ్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లలో రహస్య కోడ్‌లతో ఆర్డర్లు తీసుకుంటారు. ఈ రకమైన ఆర్డర్లను కేరళ సహా, ఇతర రాష్ట్రాల్లో అధికారులు గుర్తించారు. బ్యాంక్ అకౌంట్లు వాడితే దొరికిపోతామని, కేవలం క్రిప్టోకరెన్సీ రూపంలోనే చెల్లింపులు తీసుకుంటున్నారు. నకిలీ నంబర్ ప్లేట్లు ఉన్న రేసింగ్/సూపర్ బైక్‌లను వాడుతున్నారు. హైవేల మీద చెక్‌పోస్టుల వద్ద అనుమానం రాకుండా ఉండేందుకు యువ జంటల లాగా నటిస్తూ డ్రగ్స్ పార్సిళ్లను చేరవేస్తున్నారు. భూమార్గంలో తనిఖీలు పెరగడంతో, అంతర్జాతీయ సముద్ర మార్గాల ద్వారా కొచ్చి, కోజికోడ్ పోర్టుల ద్వారా డ్రగ్స్ కంటైనర్లు రాష్ట్రంలోకి వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో మలబార్ కారిడార్ గుండా ఇవి ప్రవేశిస్తున్నాయి.

### ఈటీవీ భారత్‌తో కేరళ ఎక్సైజ్ కమిషనర్ ఏం అన్నారంటే!

పార్లమెంట్‌లో సమర్పించిన అధికారిక గణాంకాల ప్రకారం, గడిచిన దశాబ్ద కాలంలో దేశంలోనే అత్యధికంగా 85,000కి పైగా నార్కోటిక్స్ కేసులు కేరళలోనే నమోదయ్యాయి. అయితే, ఈ గణాంకాలపై కేరళ ఎక్సైజ్ కమిషనర్ జె. కిషోర్ కుమార్ ఈటీవీ భారత్‌తో మాట్లాడారు. కేసులు ఎక్కువగా ఉన్నాయంటే అర్థం రాష్ట్రంలో డ్రగ్స్ పెరిగిపోయాయని మాత్రమే కాదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు మునుపెన్నడూ లేనంత గట్టిగా నిఘా పెట్టి, నెట్‌వర్క్‌లను పట్టుకుంటున్నాయని అర్థం అని ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూమిని అమ్ముతున్న వారిపై చర్యలు

- **మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



**టీ మీడియా ,జూన్ 26, ఆత్మకూర్:** ఆత్మకూర్ మండలంలోని జూరాల గ్రామంలో చోటుచేసుకున్న వివాదాస్పద ఇంటి నిర్మాణ స్థలాల విక్రయాల అంశం రాజకీయ దుమారం రేపుతోంది. ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించడం సరికాదంటూ బీఆర్ఎస్ నాయకుడు నరసింహులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు తనపై దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో నరసింహులు చేతికి గాయమైంది. ఘటన అనంతరం మక్తల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జూరాల గ్రామానికి చేరుకుని బాధితుడిని పరామర్శించారు. అనంతరం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బాధితుడికి న్యాయం చేయడంతో పాటు తగిన పరిహారం అందించాలని, ఘటనకు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై జయన్న ను డిమాండ్ చేశారు. అలాగే జూరాల ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలికితీయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, నాయకులు పిన్నంచర్ల బంగారు శ్రీనివాసులు, మాసన్న, రియాజ్ తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన

- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**



**టీ మీడియా, జూన్ 26 ,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా అమరచింత మండలం పామడ్డిపల్లి శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ శుక్రవారం సందర్శించారు. పాఠశాలలోని మౌలిక వసతుల గురించి విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థినిల మౌలిక వసతులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జబ్బార్, సిపిఎం సీనియర్ నాయకులు మహమూద్, మండల కార్యదర్శి జీఎస్ గోపి, మండల కార్యదర్శివర్గ సభ్యులు అజయ్, వెంకటేష్,టీ రాఘవేంద్ర సీపీఎం అమరచింత 7వ్త వార్డు కౌన్సిలర్ మాధవి రాజేందర్, పాంరెడ్డిపల్లె ఉపసర్పంచ్ వేనెలమోహన్, శంకర్,రాజు,కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి సభకు ప్రత్యేక ఆహ్వానం



**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :** వచ్చేనెల 5వ తారీఖు భువనగిరిలో జరిగే సభకు వ తెలంగాణ రాజ్యాధికార పార్టీ నుండి వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్ వారి కమిటీ ద్వారా ఆఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డా" సతీష్ యాదవ్ మాట్లాడుతూ బీసీలు పెట్టిన ఏ సభకు అయినా అఖిలపక్ష ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, ప్రజా సమస్యలపై మాట్లాడే ప్రతి ఒక్కరికి ఐక్యవేదిక మద్దతు ఉంటుందని.భువనగిరిలో జరిగే సభకు తప్పకుండా మేము హాజరవుతామని, అలాగే వివిధ ప్రజా సంఘాలు కూడా హాజరుకావాలని మేము కోరుతున్నాము. భ కార్యక్రమంలో టీఅర్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, కోటేశ్వర్, మహేందర్, భీమన్న, బాల దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు బీమా హర్షణీయం

- **జిల్లా అధ్యక్షులు భరత్, ప్రధాన కార్యదర్శి వినోద్ సాగర్**





**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారీ బీమా పథకాన్ని రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేయడంపై వనపర్తి జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భరత్ జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలో కార్పొరేషన్లు సొసైటీలు స్థానిక సంస్థలలో వేలాదిమంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని. వారికి కూడా రూ.60 లక్షల వరకు బీమా రక్షణ కల్పించడం ఉద్యోగుల కుటుంబాలకు గొప్ప భరోసా కలిగిస్తుందని అధ్యక్ష కార్యదర్శి పేర్కొన్నారు. గతంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషించినప్పటికీ అనేక సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరంగా ఉండే పరిస్థితి నెలకొనేదినీ. ప్రస్తుతం ప్రభుత్వం వారికి కూడా ఈ బీమా పథకం పరిధిలోకి తీసుకురావడం అభినందనీయమని తెలిపారు. అలాగే ఏజెన్సీ వ్యవస్థను తీసివేసి కార్పొరేషన్ లేదా ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని జేఏసీ నాయకులు తెలియజేశారు.



## స్పోర్ట్స్ కొట్టాలో ఉద్యోగాలు సాధించిన యువకులు

- **శాలువాలతో సత్కరించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :** హాకీ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు యువకులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించారు. గుండ్యావాల నాయక్ తండాకు చెందిన దివాకర్ ఎయిర్ఫోర్స్ లో ఉద్యోగం సంపాదించారు.ముందరి తాండకు చెందిన అర్జున్ టెండూల్కర్ అగ్ని వీరులు ఉద్యోగం సంపాదించారు.గట్లఖానాపురం తండాకు చెందిన ఎం. భాస్కర్ టెరిటోరియల్ ఆర్మీలో ఉద్యోగం సంపాదించాడు.వీరినీ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం వనపర్తి లోని నంది హిల్స్ లో గల తన నివాస కార్యాలయంలో శాలువాలతో సత్కరించి అభినందించారు.ఉద్యోగాలు సంపాదించిన యువకులు ముగ్గురు హాకీ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరచడం ద్వారా ఈ వయసులోనే ఉద్యోగాలు సాధించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.యువకులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, కౌన్సిలర్ ధనలక్ష్మి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, హాకీ అసోసియేషన్ అధ్యక్షులు మన్నెం యాదవ్, ప్రధాన కార్యదర్శి బోలెమోని కుమార్, దయానంద్, సభ్యులు రామ్మోహన్ నిరంజన్ గౌడ్ స్వామి వహీద్ ప్రశాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల వైపు రైతుల దృష్టిని మళ్లించాలి

- **డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**టీ మీడియా , జూన్ 26, వనపర్తి బ్యూరో :** పెద్దమందడి మండలం మోజర్ల హార్టికల్చర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. వార్షికోత్సవ కార్యక్రమానికి కళాశాల అసోసియేట్ డీన్ వీణ జోషి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, కళాశాల గేయంతో ప్రారంభించారు.చిన్నా రెడ్డి మాట్లాడుతూ నాగరికత అనేది నది పరిసరాల ప్రాంతాలలోనే నాగరికత ప్రారంభమైంది అని అన్నారు. నది పరిసరాల ప్రాంతాలలో సాగునీరు తీసుకొని పంటలు పండించుకొని వచ్చిన ధాన్యాన్ని వండుకొని తినడం జరిగింది అని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఉన్నత ప్రతిభను ప్రదర్శించాలి అని అన్నారు.మోజర్ల కళాశాల విద్య ప్రమాణాలను పెంపొందించి మంచి హార్టికల్చర్ రీస్టులను తయారు చేయాలని ఉపాధ్యాయ బృందానికి సూచించారు.

దేశ భవిష్యత్ విద్యార్థులదే కాబట్టి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణ, అంకిత భావం తో ఉన్నత లక్ష్యాలను సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అగ్రికల్చర్ డీన్ చినా ,కళాశాల అసోసియేట్ డీన్ వీణ జోషి , ప్రొఫెసర్లు శాహినాజ్ , రాజశేఖర్, వెంకటస్వామి, కళాధర్ బాబు, తెలంగాణ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మోజర్ల, మద్దిగట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భారత పౌరసత్వానికి నిజమైన రుజువు పత్రం ఏదీ?

- **చట్టం ఏం చెబుతోంది..?**




**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** పాస్‌పోర్ట్ సేవా దివస్' సందర్భంగా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఒక సీనియర్ అధికారి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీశాయి. భారత పాస్‌పోర్ట్ కేవలం ఒక ప్రయాణ పత్రం (ట్రావెల్ డాక్యుమెంట్) మాత్రమేనని, అది పౌరసత్వానికి తిరుగులేని రుజువు కాదని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకటనతో సోషల్ మీడియాలో సామాన్య ప్రజల నుంచి ప్రశ్నలు వెల్లువెత్తాయి. పాస్‌పోర్ట్‌లు, ఓటర్ ఐడీలు, ఆధార్ కార్డులు పౌరసత్వానికి అంతిమ రుజువు కాకపోతే, మరి అసలైన పౌరసత్వ రుజువు ఏది? చట్టం ఏం చెబుతోంది? అనే అంశాలపై గందరగోళం నెలకొంది.

### పాస్‌పోర్ట్ చట్టం, కోర్టు తీర్పులు ఏం చెబుతున్నాయి?

పాస్‌పోర్ట్ కలిగి ఉండటం అంటే ఆ వ్యక్తి ఖచ్చితంగా భారత పౌరుడే అని చెప్పడానికి వీల్లేదని చట్టాలు స్పష్టం చేస్తున్నాయి. 1967 పాస్‌పోర్ట్ చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం.. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం అవసరమని భావిస్తే, భారత పౌరుడు కాని వ్యక్తికి కూడా పాస్‌పోర్ట్ లేదా ప్రయాణ పత్రాన్ని జారీ చేయవచ్చు. అంటే, చట్టపరంగా పాస్‌పోర్ట్, పౌరసత్వం వేర్వేరు. ఇదే అంశాన్ని 2013లో బాంబే హైకోర్టు సైతం ఒక తీర్పులో సమర్థించింది. పాస్‌పోర్ట్ కలిగి ఉన్నంత మాత్రాన ఒక వ్యక్తిని భారత పౌరుడిగా నిశ్చయాత్మకంగా పరిగణించలేమని కోర్టు స్పష్టం చేసింది.

### పౌరసత్వ చట్టం 1955 ఏం చెబుతోంది?

భారత పౌరసత్వాన్ని నిర్ధారించే ఏకైక చట్టపరమైన ఆధారం '1955 పౌరసత్వ చట్టం'. ఈ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 5 మార్గాల్లో పౌరసత్వం లభిస్తుంది:పుట్టుక ద్వారా: జనవరి 26, 1950 -- జూలై 1, 1987 మధ్య భారతదేశంలో జన్మించిన ఎవరికైనా పుట్టుకతోనే పౌరసత్వం లభించింది. 1987 నుండి 2003 మధ్య జన్మించిన వారికి తల్లిదండ్రులలో ఒకరు భారత పౌరులై ఉండాలి. 2003 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రులిద్దరూ భారత పౌరులై ఉండాలి. లేదంటే ఒకరు పౌరుడై, మరొకరు అక్రమ వలసదారుడు కాకూడదు.

వంశపారంపర్యంగా విదేశాల్లో జన్మించినా, వారి జననాన్ని ఒక సంవత్సరంలోపు భారత రాయబార కార్యాలయంలో నమోదు చేయిస్తే వంశపారంపర్యంగా పౌరసత్వం లభిస్తుంది.రిజిస్ట్రేషన్: భారతీయ సంతతికి చెందిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవడం ద్వారా పౌరసత్వం పొందవచ్చు. భారతీయ సంతతికి చెందిన వ్యక్తులు దరఖాస్తు ద్వారా నమోదు చేసుకోవడం ద్వారా లేదా, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో, కేంద్ర ప్రభుత్వం ద్వారా పౌరసత్వం పొందవచ్చు.నేచురలైజేషన్: అక్రమ వలసదారుడు కాకుండా, భారతదేశంలో వరుసగా 12 ఏళ్లు నివసించిన ఏ విదేశీ జాతీయునికైనా కేంద్ర ప్రభుత్వం సహజీకరణ ధృవీకరణ పత్రం మంజూరు చేయవచ్చు.భూభాగ విలీనం ద్వారా: భారతదేశంలో ఏదైనా కొత్త ప్రాంతాన్ని విలీనం చేసినప్పుడు, ప్రభుత్వం ఒక ఉత్తర్వు ద్వారా అక్కడి ప్రజలకు పౌరసత్వం కల్పిస్తుంది.

### అసలైన రుజువు పత్రం ఏది?

పై ఐదు ప్రక్రియల ద్వారా ప్రభుత్వం అధికారికంగా జారీ చేసే 'పౌరసత్వ ధృవీకరణ పత్రం' మాత్రమే భారత పౌరసత్వానికి అసలైన, అంతిమ చట్టపరమైన రుజువు. మనం నిత్యం వాడే పాస్‌పోర్ట్, ఆధార్ కార్డ్, ఓటర్ ఐడీ, పాన్ కార్డ్ వంటివన్నీ కేవలం దేశంలో నివసించడానికి, ప్రభుత్వ సేవలు పొందడానికి ఉపయోగపడే 'గుర్తింపు, చిరునామా పత్రాలు' మాత్రమే కానీ, అవి పౌరసత్వ ధృవీకరణ పత్రాలు కావు.

## భక్తిశ్రద్ధలతో పీర్ల నిమజ్జనం

- **గ్రీన్ యార్డ్స్ ఆధ్వర్యంలో పానకం పాల పంపిణీ**



**టీ మీడియా, జూన్ 26, వనపర్తి బ్యూరో :** మొహర్రం పండుగ సందర్భంగా 10రోజులు మతాలకు అతీతంగా పూజలు అందుకున్న గట్టు మీనయ్య(ఇమాం హుస్సేన్)భక్తుల కోలాహలంతో నిమజ్జనానికి తరలినారు. గట్టు మీనయ్యకు నందిమల్ల.శారద అశోక్ తమ స్వగృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రీన్ యార్డ్స్ ఆధ్వర్యంలో మొహర్రం సందర్భంగా యూసుఫ్ పానకం పాల పంపిణీ చేశారు.మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన మొహర్రం హిందూ ముస్లిం సోదరుల మధ్య ఐక్యత పెంచుతుందని యూసుఫ్ అన్నారు.ఈ కార్యక్రమములో నందిమల్ల శారద అశోక్,ఉంగ్లం. తిరుమల్,కౌన్సిలర్ ఏర్వ అరుణ శ్రీనివాసులు, సబ్బిరెడ్డి.రవీందర్ రెడ్డి, సయ్యద్,ఖలీల్,తదితరులు పాల్గొన్నారు.

## మొహరంను శాంతియుతంగా జరుపుకోవాలి



**టీ మీడియా ,జులై 26, ఆత్మకూర్:**మొహర్రం పండుగను పురస్కరించుకుని ఈరోజు వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలోని పెద్దపీర్ల మసీదును దర్శించుకొని పెద్దపీర్లకు చాదర్(దట్టి) పూలు సమర్పించి,ప్రత్యేక ప్రార్థనలు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి . ఈ మొహరం పండుగను శాంతియుతంగా, అందరూ కలిసిమెలిసి చేసుకోవాలని సూచించారు.

# తొలిరోజు సమస్యల నడుమ సర్ సర్వే ప్రారంభం

• పలుచోట్ల పనిచేయని మొబైల్ యాప్‌లు



**టీ మీడియా, జూన్ 26, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొదటి రోజు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రారంభమైంది. ఎన్నికల అధికారులు ముందస్తు జాగ్రత్తలపై దృష్టి పెట్టకపోవడంతో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ సక్రమంగా జరగలేదు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ బూత్‌లున్నాయి. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, రెవెన్యూతో పాటు ఇతర శాఖల్లోని సిబ్బంది బీఎల్?వోలుగా ఉన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం ఇటీవల కొత్త ఫోన్లను అందించింది. పాత ఫోన్?లోని సిమ్?లను ఈ ఫోన్?లో వేసుకున్నారు. ఇందులో అంగన్?వాడీ కేంద్రాలకు సంబంధించిన వివరాల నమోదుకు మాత్రమే అవకాశం ఉంది. సర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నా ఈ ఫోన్లలో లింక్ ఓపెన్ కావడం లేదు. ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలిచ్చిన తర్వాత అందులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఈ ఎస్ఐఆర్ యాప్ ద్వారానే అప్‌లోడ్ చేయాలి. ఆ ఫోన్లు పని చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు బీఎల్?వోలుగా ఉన్న పోలింగ్? కేంద్రాల్లో ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ దాదాపుగా ఆగిపోయింది. 28న దేశవ్యాప్తంగా పోలియో టీకా కార్యక్రమం ఉంది. దీని బాధ్యతలను అంగన్?వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలకు అప్పగించారు. నాలుగైదు రోజుల పాటు పూర్తి స్థాయిలో ఈ బాధ్యతలపై దృష్టి పెట్టాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు ఉండడంతో చాలా చోట్ల మొదటి రోజు ఆశా కార్యకర్తలు పత్రాలను పంపిణీ చేయలేదు.

మొహర్రం ఉండడంతో పాతబస్తీలో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను అందించలేదు. రెండు, మూడు రోజుల పాటు పత్రాలు ఇవ్వొద్దని కొన్ని ప్రాంతాల్లో స్థానిక నేతలు బీఎల్?వోలపై ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతాల్లో పత్రాల పంపిణీని నిలిపివేశారు.

మరోవైపు హైదరాబాద్‌లోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఎన్యూమరేషన్ పత్రాల ముద్రణ పూర్తి కాకపోవడంతో ఓటర్లకు పంపిణీ చేయలేదు. ఎన్నికల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా తెలుగులో పత్రాలను ముద్రించాలని నిర్ణయించింది.

హైదరాబాద్‌లో ఇంగ్లిషులో ముద్రించాలని రాజకీయ పార్టీల నుంచి విజ్ఞప్తులొచ్చాయి. ఎన్నికల సంఘం ఆలస్యంగా స్పందించింది. ఇంగ్లిష్‌లో పత్రాల ముద్రణకు అనుమతిలిచ్చింది. దీంతో గ్రేటర్? పరిధిలోని పలుచోట్ల ఇబ్బందులు తలెత్తాయి. బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, ముషీరాబాద్, యాకుత్‌పుర, జూబ్లీహిల్స్ వంటి నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ పత్రాలు సమయానికి రాలేదు. గ్రేటర్? పరిధిలోని చాలా పోలింగ్ బూత్‌ల పరిధిలో మొదటి రోజు పత్రాల పంపిణీ జరగలేదు. పలుచోట్ల బీఎల్‌వోల జాడనే కనిపించలేదు.

**అయోమయానికి గురైన బీఎల్‌వోలు :** ఎన్యూమరేషన్ పత్రాల పంపిణీ, ఓటర్లకు వాటిని వివరించడంలో పలు ప్రాంతాల్లో బీఎల్‌వోలు అయోమయానికి గురయ్యారు. వారికి క్షేత్రస్థాయిలో శిక్షణ ఇచ్చినప్పటికీ సాంకేతికంగా ఆన్‌లైన్‌లో కానీ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన లింక్? కానీ తెరిచి ఓటర్ల జాబితా వివరాలు తెలుసుకోవడంలో తికమకపడ్డారు. ఓటర్లు పత్రాన్ని ఎలా నింపాలని అడిగితే కొన్నిచోట ఏం చెప్పాల్లో అర్థం కాక తలలు పట్టుకున్నారు. పలుచోట్ల మ్యాపింగ్ జరిగిన ఓటర్లకే ప్రాధాన్యమిచ్చారు. ఎన్యూమరేషన్ పత్రాలను వారికే పంపిణీ చేశారు. ఇది పూర్తైన తర్వాత అన్‌మ్యాపింగ్ పత్రాలను అందిస్తామని పేర్కొనడంతో అక్కడి ఓటర్లు మౌనంగా ఉండిపోయారు. మొదటిరోజు పలు పోలింగ్? కేంద్రాల్లో 20-50 వరకు ఎన్యూమరేషన్? పత్రాలను ఓటర్లకు అందించారు.

**సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలి**

సర్? ప్రక్రియలో భాగంగా జిల్లాల్లోనూ ఎన్యూమరేషన్? ఫారాల పంపిణీ జరుగుతోంది. చనిపోయిన వారు, రెండు చోట్ల ఓటు ఉన్నవారిని గుర్తించి ఆన్?లైన్?లో నమోదు చేస్తున్నారు. అలాగే ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరుకి ఫారాలు అందజేయాలని అధికారులు సూచించారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ సర్? ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని బీఎల్?వోలను ఆదేశించారు.

**టోల్? ఫ్రీ నంబర్?కు ఫిర్యాదు చేయవచ్చు**

సర్? ప్రక్రియ కోసం 119 ఈఆర్?వోలు, 882 ఏఈఆర్?వోలు, 3,596 సూపర్?వైజర్లు, 35,985 బూత్? లెవెల్? ఆఫీసర్లను ఎన్నికల కమిషన్? నియమించగా వివిధ రాజకీయ పార్టీలు 49018 మంది బూత్? లెవల్? ఏజెంట్లను నియమించాయి. ఒకవేళ బీఎల్?వో ఇంటికి రాకపోతే 1950 టోల్? ఫ్రీ నంబర్?కు ఫిర్యాదు చేయవచ్చని ఈసీ సూచించింది.

# ప్రతీ రోజూ వెయ్యి మందికి తిరుమల శ్రీవారి దర్శనం ఫ్రీ..

• ఉచితంగా రూ.50 లడ్డూ కూడా..



**టీ మీడియా, జూన్ 26, తిరుమల :** తిరుమల శ్రీవారి దర్శనాలపై టీటీడీ కీలక ప్రకటన జారీ చేసింది. ప్రతీ రోజూ వెయ్యి మంది వయోవృద్ధులు, దివ్యాంగులకు ఉచిత దర్శనం కల్పించనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం మూడు నెలలు ముందుగానే ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవాలని సూచించింది. దీని వల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వామివారి దర్శనం ప్రశాంతంగా చేసుకోవచ్చంది. అంతేకాకుండా ఈ టికెట్ పొందినవారికి ఉచితంగా రూ.50 లడ్డూ కూడా ఇవ్వనున్నట్లు తెలిపింది. తిరుమలలోని నంబి ఆలయం వద్ద సీనియర్ సిటిజన్ల ప్రత్యేక దర్శనం క్యూలైన్ ద్వారా మధ్యాహ్నం 3 గంటలకు దర్శనానికి అనుమతించనున్నట్లు స్పష్టం చేసింది. సీనియర్ సిటిజన్ల దర్శనానికి సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని సూచించింది. దళారుల మాటలు విని భక్తులు మోసపోవద్దని పేర్కొంది.

**ఈ నెంబర్‌కు కాల్ చేయండి**

ఇటీవల కొంతమంది దళారులు శ్రీవారి దర్శనం, వసతి గదుల పేరుతో భక్తులను మోసగిస్తున్నారు. ఇలాంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. భక్తులు కొంతమంది వీరి మాయ మాటలను నమ్మి మోసపోతున్నారు. దీంతో ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని టీటీడీ సూచించింది. ఎవరైనా దర్శనం, వసతి గదుల టికెట్లను ఇప్పిస్తామని సంప్రదిస్తే తమకు ఫిర్యాదు చేయాలని సూచించింది. టీటీడీ హెల్ప్‌లైన్ నెంబర్ 155257కు కాల్ చేయాలని భక్తులను కోరింది. మధ్యవర్తులు, దళారుల మాటలు విని డబ్బులు పోగోట్టుకోవద్దని, ఇలాంటివారు పట్టుబడితే కఠిన చర్యలు తీస్నుకుంటామని హెచ్చరించింది. దళారులపై టీటీడీ ప్రత్యేక దృష్టి పెట్టింది. అలాగే వయోవృద్ధుల దర్శనానికి సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, వాటికి భక్తులు పట్టించుకోవద్దని తెలిపింది. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని పేర్కొంది. భక్తులు సరైన సమాచారం కోసం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ www.tirumala.org, https://ttdevastanams.ap.in ను మాత్రమే సంప్రదించాలని సూచించింది. మధ్యవర్తుల, దళారుల మాట నమ్మి మోసపోవద్దని భక్తుల్ని కోరారు.

**ఆన్‌లైన్‌లో టికెట్లు**

కాగా దివ్యాంగులు, 60 ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్లు, పిల్లలకు టీటీడీ ప్రత్యేక దర్శనం అవకాశం కల్పిస్తోంది. ప్రత్యేక క్యూలైన్ల ద్వారా వీరిని దర్శనానికి అనుమతిస్తోంది. ప్రతీ నెలా ఈ కోటాకు సంబంధించిన టికెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. భక్తులకు మూడు నెలలు ముందుగానే బుక్ చేసుకుని స్వామివారి దర్శనం చేసుకోవచ్చు. తిరుమలలో కొంతమంది దళారులు ఈ టికెట్లను ఇప్పిస్తామంటూ మోసం చేస్తున్నారు. స్వామివారి దర్శనం త్వరగా చేసుకోవాలనే ఉద్దేశంతో కొంతమంది వీరి మాటలను నమ్మి మోసపోతున్నారు. తమ వద్ద ఉన్న డబ్బులను కూడా కోల్పోతున్నారు.

# బొగ్గు లారీని ఢీకొన్న వ్యాన్

విషమంగా ఉండటంతో రాంచీలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బల్సగరా ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, మారంగ్‌మర్చా గ్రామానికి చెందిన బ్యాండ్-తాషా బృంద సభ్యులు ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వ్యానులో వెళ్లారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మొత్తం అంతా ఒకే వాహనంలో తిరిగి బల్సగరా వైపు బయలుదేరారు. ఇదే సమయంలో రామ్‌గఢ్ వైపు నుంచి వేగంగా వస్తున్న బొగ్గు లారీ ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఎదురుగా వచ్చిన వ్యానును ఢీకొట్టింది.లారీ ఢీకొట్టిన వేగానికి వ్యాను పూర్తిగా ధ్వంసమైంది. వాహనం ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో అందులో ప్రయాణిస్తున్న వారంతా తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల్లో ఆరుగురు మారంగ్‌మర్చా గ్రామానికి, ఇద్దరు బల్సగరా ప్రాంతానికి చెందిన వారిగా భావిస్తున్నప్పటికీ అధికారికంగా ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది సహాయంతో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. రామ్‌గఢ్ సదర్ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, మొత్తం ఎనిమిది మందిని ఆస్పత్రికి తీసుకువచ్చారని, వారిలో ఏడుగురు అప్పటికే మృతి చెందారని చెప్పారు. తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం రాంచీకి పంపినట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం మార్చురీలో భద్రపరిచినట్లు వెల్లడించారు.రామ్‌గఢ్ ఎస్‌డీపీఓ ఆలోక్ రంజన్ మాట్లాడుతూ, ప్రాథమిక దర్యాప్తులో లారీ రాంగ్‌సైడ్‌లోకి వచ్చి వ్యానును ఢీకొట్టినట్లు తెలుస్తోందన్నారు. వ్యానులో బ్యాండ్-తాషా బృంద సభ్యులు ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఢీకొట్టిన తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమైందని, అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ప్రమాదంతో మృతుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామ్‌గఢ్-బొకారో జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో రహదారిపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. స్థానిక ప్రజలతో అధికారులు చర్చలు జరిపి రహదారి దిగ్బంధాన్ని తొలగించే ప్రయత్నం చేశారు.

గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ శాశ్వత భద్రతా చర్యలు తీసుకోవడం లేదన్నారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఈ ప్రాంతాన్ని ‘బ్లాక్ స్పాట్’గా గుర్తించి వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానికుల సమాచారం ప్రకారం ఇదే ప్రాంతంలో గత నాలుగు రోజుల వ్యవధిలోనే పదిమందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై వేగ నియంత్రణ చర్యలు, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ పర్యవేక్షణను పెంచాలని కోరుతున్నారు. ప్రస్తుతం ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుల పూర్తి వివరాలు, ప్రమాదానికి దారితీసిన ఖచ్చితమైన కారణాలను వెలికితీసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# వెనెజువెలాకు భారత్ ఆపన్నహస్తం

• ‘ఆపరేషన్ అమిస్టాడ్’ పేరుతో సాయం



**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** వరుస భూకంపాలతో అతలాకుతలమైన వెనుజువెలాకు భారత్? ఆపన్నహస్తం అందించింది. ఆపరేషన్? అమిస్టాడ్? పేరుతో ఆ దేశానికి భారీ సహాయక కార్యక్రమాన్ని చేపట్టింది. రెండు వాయుసేన విమానాల్లో సహాయక సామాగ్రి, వైద్యబృందాన్ని పంపింది. వెనుజువెలాకు సహాయం అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ మిషన్?కు ‘ఆపరేషన్? అమిస్టాడ్?’ అని నామకరణం చేసినట్లు విదేశాంగ మంత్రి జైశంకర్? ఎక్స్? వేదికగా పేర్కొన్నారు. మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలకు భారత్? కట్టుబడి ఉంటుందని జైశంకర్? పునరుద్ఘాటించారు.ఇక, 60 పారా ఫీల్డ్ హాస్పిటల్‌కు చెందిన ఒక వైద్య బృందం వెనిజులాకు బయలుదేరిందని భారత సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. “ఈ బృందంలో 9 మంది వైద్య అధికారులతో సహా 41 మంది సిబ్బంది ఉన్నారు. భూకంప బాధితులకు అత్యవసర వైద్య సంరక్షణ, గాయాల నిర్వహణ, శస్త్రచికిత్స, ఇతర అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించనున్నారు” అని పేర్కొంది.

**సైనిక బలగాలను కేటాయించిన అమెరికా**

మరోవైపు, వెనుజువెలాలో సహాయక చర్యలకు మద్దతుగా అమెరికా తన సైనిక బలగాలను కేటాయించింది. అమెరికా విదేశాంగ శాఖ ఆదేశాల మేరకు సదరన్? కమాండ్? ఒక భారీ మానవతా సహాయక చర్యను ప్రారంభించింది. ఇందుకోసం సి-17 గ్లోబ్?మాస్టర్, సి-130 హెర్క్యులస్? రవాణా విమానాలను మోహరించింది. ?ఇక, భారత్?, అమెరికాతో పాటు చిలీ, బొలీవియా, బ్రెజిల్, అర్జెంటీనా, మెక్సికో సహా పలు దేశాలు కారకాస్‌కు సహాయాన్ని అందించాయి.మరోవైపు, భూకంపం వల్ల జరిగిన విధ్వంసం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఈ క్లిష్ట సమయంలో వెనుజువెలాకు కావాల్సిన వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఈ ఆపరేషన్? చేపట్టారు. ఇక, ప్రధాని పంపిన ఎక్స్? పోస్టుకు వెనుజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్? కృతజ్ఞతలు తెలిపారు.

**ఆందోళనకర రీతిలో మృతుల సంఖ్య**

ఇదిలా ఉండగా, వెనిజులాలో బుధవారం వరుసగా 7.2, 7.5 తీవ్రతతో రెండు విధ్వంసకర భూకంపాలు సంభవించాయి. దీంతో చాలా ప్రాంతాల్లో భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ ఘటనలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, మృతుల సంఖ్య ఆందోళనకర రీతిలో పెరుగుతోంది. గురువారం 164 ఉన్న మృతుల సంఖ్య, శుక్రవారం నాటికి 235కు చేరింది. అలాగే, 4300 మంది గాయపడ్డారని ఆరోగ్య శాఖ మంత్రి కార్లోస్? అల్వరాడో తెలిపారు. గాయపడిన చాలా మందికి శస్త్రచికిత్స అవసరమని ఆయన పేర్కొన్నారు. వేల మంది పైగా ఆచూకీ గల్లంతయ్యిందని చెప్పారు.ఇక, భూకంప దాటికి రాజధాని కారకాస్, లా గువైరా ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఫలితంగా, దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లింది. ఆయా ప్రాంతాల నుంచి వెలువడిన లెక్కలేనన్ని దృశ్యాలు, అక్కడి నివాసితులు ఎదుర్కొన్న నష్ట తీవ్రతను ప్రతిబింబిస్తున్నాయి. మరోవైపు, వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ఇదివరకే అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అలాగే, మౌలిక సదుపాయాలు, ఆసుపత్రులు, ఇళ్ల మరమ్మతులకు నిధులు సమకూర్చేందుకు 200 మిలియన్ డాలర్ల పునర్నిర్మాణ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

# ఏఐ పునాదులను పటిష్టం చేద్దాం!



మీటింగ్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ అమెరికాలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది.

**వాల్‌మార్ట్ సీఈఓతో వినయ్ క్వాత్రా భేటీ**

కొద్ది రోజుల క్రితం అమెరికాలోని భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా పెట్టుబడి విస్తరణ, సరఫరా గొలుసు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల గురించి చర్చించడానికి అగ్రశ్రేణి కార్పొరేట్, టెక్నాలజీ నాయకులతో పలు ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించారు. అమెరికాతో దిల్లీకి పెరుగుతున్న ఆర్థిక, సాంకేతిక భాగస్వామ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. భారత మార్కెట్లో తమ ఉనికిని మరింత విస్తరించుకోవడంపై చర్చించడానికి రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ ప్రెసిడెంట్, సీఈఓ క్రిస్ నికోలస్‌తో సమావేశమయ్యారు. “దేశంలో వాల్‌మార్ట్ పెట్టుబడులు, దీర్ఘకాలిక వృద్ధి ప్రణాళికలు, పటిష్టమైన సరఫరా గొలుసులను నిర్మించాలనే నిబద్ధతపై ఆ కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ క్రిస్ నికోలస్‌తో ఫలప్రదమైన చర్చలు జరిపా “ అని వినయ్ క్వాత్రా పేర్కొన్నారు.

**మోదీ సీషెల్స్ పర్యటన**

సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మిని అహ్వానం మేరకు ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశంలో జూన్ 27-29 వరకు పర్యటించనున్నారు. జూన్ 29న జరిగే సీషెల్స్ జాతీయ దినోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొననున్నారు. అలాగే సెషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ప్రవాస భారతీయులతో కూడా సమావేశమవుతారు. అయితే మోదీ పర్యటన నేపథ్యంలో విక్టోరియా-మహే ప్రాంతమంతటా ప్రవాస భారతీయులు ఆయనకు స్వాగతం పలుకుతూ పోస్టర్లను ఏర్పాటు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై సీషెల్స్‌లోని భారత హైకమిషనర్ రోహిత్ రతీశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పర్యటనను ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. భారత్, సీషెల్స్ దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని హైలెట్ చేశారు. “భారత్, సీషెల్స్ మధ్య లోతైన చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయి.ప్రధాని మోదీ పర్యటన ఇరుదేశాల సహకారాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. పౌర మౌలిక సదుపాయాలు, రక్షణ సహకారం వంటి రంగాలలో భారత్ సహాయంతో చేపట్టిన అనేక ప్రాజెక్టుల ప్రారంభోత్సవం ఈ పర్యటనలో జరగనుంది. మోదీ పర్యటన హిందూ మహాసముద్రం ప్రాంతంలో భద్రతా సహకారానికి కొత్త ఊపునిస్తుంది” అని రోహిత్ రతీశ్ స్పష్టం చేశారు.

# లండన్‌లో తెలంగాణ విద్యార్థి అనుమానాస్పద మృతి!



**టీ మీడియా, జూన్ 26, హైదరాబాద్ బ్యూరో :** ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లిన తెలంగాణకు చెందిన ఓ యువకుడు అక్కడ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్ల గ్రామానికి చెందిన షాపుసాని మధుసూదన్ రెడ్డి, మంజుల దంపతుల కుమారుడు షాపుసాని శ్రీనాథ్ రెడ్డి (25) బ్రిటన్‌లో హఠాన్మరణం చెందాడు. ఉన్నత విద్య కోసం లండన్ వెళ్లిన శ్రీనాథ్ రెడ్డి.. అక్కడ లీసెస్టర్ పట్టణంలోని ఓ ప్రముఖ యూనివర్సిటీలో ఎంఎస్ మొదటి సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసి, ప్రస్తుతం రెండో సంవత్సరం చదువుతున్నాడు. అంతా సవ్యంగా సాగుతోందనుకున్న సమయంలో శ్రీనాథ్ రెడ్డి మరణవార్త వినాల్సి రావడంతో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.మృతుడి స్నేహితులు అందించిన వివరాల ప్రకారం.. ఈనెల 22వ తేదీ రాత్రి శ్రీనాథ్ రెడ్డి తన రూమ్‌మేట్ లేదా ఒక స్నేహితుడి పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యాడు. బర్త్‌డే పార్టీ ముగిసిన తర్వాత రాత్రి ఆలస్యంగా లండన్‌లోని తను ఉంటున్న గదికి చేరుకుని నిద్రపోయాడు. అయితే, మరుసటి రోజు ఎంత సమయం గడిచినా శ్రీనాథ్ గది నుంచి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన అతడి స్నేహితుడు లోపలికి వెళ్లి చూశాడు. అప్పటికే శ్రీనాథ్ రెడ్డి మంచంపై స్పృహ లేకుండా పడి ఉండటం, మరణించి ఉండటాన్ని గమనించిన స్నేహితుడు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాడు. వెంటనే ఈ సమాచారాన్ని లండన్‌లో ఉన్న ఇతర మిత్రులకు చేరవేశాడు.

**కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు**

లండన్‌లో ఉన్న శ్రీనాథ్ రెడ్డి స్నేహితులు ఈ విషాద వార్తను స్వగ్రామమైన తలమడ్లలోని అతడి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. చేతికి అందిన కొడుకు లండన్‌లో అనుమానాస్పద స్థితిలో మరణించాడనే వార్త వినగానే తల్లిదండ్రులు మధుసూదన్ రెడ్డి, మంజుల గుండెలవిసేలా రోదించారు. కొడుకు మరణంతో తలమడ్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తమ కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి రప్పించేందుకు, అలాగే లండన్ వెళ్లి అక్కడి అసలు పరిస్థితులను తెలుసుకునేందుకు తల్లిదండ్రులు, బంధువులు పాస్‌పోర్ట్, వీసా తదితర అత్యవసర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఈ ఘటనపై లండన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# వ్యాక్సిన్లు, క్యాన్సర్ మందులపై క్యూఆర్ కోడ్

• కేంద్ర సర్కార్ సంచలన నిర్ణయం



**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** భారతదేశ ఫార్మాస్యూటికల్ సరఫరా, నాణ్యత, భద్రత, సమగ్రతను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం గురువారం (జూన్ 25, 2026) ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో నకిలీ, నాసిరకం మందుల చలామణీకి అడ్డుకట్ట వేసేందుకు వీలుగా.. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ‘డ్రగ్స్ రూల్స్, 1945’కు కీలక సవరణలను నోటిఫై చేసింది. ఈ సరికొత్త సవరణల ద్వారా ‘షెడ్యూల్ ఎ2’ పరిధిని విస్తరించడంతో పాటు, అత్యంత కీలకమైన అదనపు కేటగిరీల మందులను కూడా క్యూఆర్ కోడ్ ఆధారిత ‘ట్రాక్ అండ్ ట్రేస్’ ఫ్రేమ్‌వర్క్ పరిధిలోకి తీసుకువచ్చింది.కొత్త నిబంధనల ప్రకారం.. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ చట్టం-1985 పరిధిలోకి వచ్చే అన్ని రకాల వ్యాక్సిన్‌లు, యాంటీమైక్రోబియల్స్ (యాంటీబయాటిక్స్), నార్కోటిక్, సైకోట్రోపిక్ డ్రగ్స్, అలాగే అన్ని రకాల క్యాన్సర్ నిరోధక ఔషధాలను ‘షెడ్యూల్ ఎ2’ కింద చేర్చారు. సవరణ ఫలితంగా, సదరు ఔషధాల తయారీదారులు తాము ఉత్పత్తి చేసే మందుల ప్రాథమిక ప్యాకేజింగ్ లేబుల్‌పై (ఉదాహరణకు బాటిల్ లేదా స్ట్రిప్), ఒకవేళ అక్కడ తగినంత స్థలం లేకపోతే ద్వితీయ ప్యాకేజింగ్ లేబుల్‌పై తప్పనిసరిగా బార్ కోడ్ లేదా క్విక్ రెస్పాన్స్ కోడ్‌ను ముద్రించాల్సి ఉంటుంది.

ట్రాక్ అండ్ ట్రేస్ సిస్టమ్ ఎలా పనిచేస్తుంది?

ఈ విధానం ద్వారా ఔషధాల తయారీ నుండి రోగికి చేరే వరకు ప్రతి దశను డిజిటల్‌గా పర్యవేక్షించవచ్చు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ల ద్వారా స్కాన్ చేసినప్పుడు ఈ క్యూఆర్ కోడ్‌లో క్రింది కీలక సమాచారం లభిస్తుంది.గతంలో ఈ క్యూఆర్ కోడ్ నిబంధన కేవలం దేశంలోని అగ్రశ్రేణి 300 ఫార్మాస్యూటికల్ బ్రాండ్లకు మాత్రమే వర్తించేది. కానీ ప్రస్తుత సవరణతో దీని పరిధి విపరీతంగా పెరిగింది. మార్కెట్లో నకిలీ క్యాన్సర్ మందులు, నాణ్యత లేని వ్యాక్సిన్ల పంపిణీని అరికట్టడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది. ముఖ్యంగా, నాసిరకం యాంటీమైక్రోబయల్ ఉత్పత్తులను గుర్తించడం ద్వారా, వైద్య రంగానికి పెద్ద సవాలుగా మారిన యాంటీ-మైక్రోబయల్ రెసిస్టెన్స్ ( మందులకు లొంగని సూపర్ బగ్స్ ఏర్పడటం)కు వ్యతిరేకంగా జరుగుతున్న జాతీయ పోరాటానికి ఈ నిర్ణయం పెద్ద ఊతాన్ని ఇస్తుంది.ఫార్మా పరిశ్రమలు, భాగస్వామ్య పక్షాలు ఈ కొత్త నిబంధనలకు అనుగుణంగా మారేందుకు ప్రభుత్వం తగినంత సమయాన్ని ఇస్తూ దశలవారీ కాలపరిమితిని విధించింది. వ్యాక్సిన్‌లు, నార్కోటిక్, సైకోట్రోపిక్, క్యాన్సర్ నిరోధక మందుల నిబంధనలు 1 జూలై ,2027 నుండి అమల్లోకి వస్తాయి. యాంటీమైక్రోబియల్స్‌కి సంబంధించిన నిబంధనలు 1 జూలై 2028 నుండి అమలులోకి వస్తాయి.

# బీసీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు

• బోర్డు సమావేశంలో ఆమోదం



**టీ మీడియా, జూన్ 26, హైదరాబాద్ బ్యూరో :** బీసీ గురుకుల విద్యాలయాల నుంచి దేశంలోనే పేరుగాంచిన ప్రముఖ విద్యా సంస్థలైన ఐఐటీ, ఐఐఐటీ, ఎన్ఐటీలకు ఎంపికైన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇవ్వనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల సొసైటీ వ్యవసాయ కాలేజీలో బీసీ గురుకుల విద్యార్థులకు అడ్మిషన్లు ఉంటాయని స్పష్టంచేశారు. మహాత్మా జ్యోతిబా ఫులే గురుకుల సొసైటీని ఇకపై తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ మహాత్మా జ్యోతిరావు ఫులే విద్యాసంస్థల సొసైటీగా మార్చేందుకు బీసీ గురుకుల సొసైటీ బోర్డు ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు.

**తెలంగాణలో 12 సైనిక్ స్కూళ్ల ఏర్పాటుకు**

గురువారం బీసీ గురుకుల సొసైటీ 6వ బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవి, పాఠశాల, ఉన్నత, ఇంటర్ విద్యాశాఖ తరఫున సైదులు, ఉషారాణి, ఎల్.భీంసింగ్, ఆర్.శ్రీధర్, జి.రమేష్, గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు, ఈడబ్ల్యూఐడీసీ చీఫ్ ఇంజినీర్ షఫీ, నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ బి. చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 12 సైనిక పాఠశాలల ఏర్పాటుకు సంబంధించి కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనల స్థితిపై వివరాల నివేదిక తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పలు నిర్ణయాలకు పచ్చజెండా ఊపారు.

**ముఖ్యాంశాలివి...**

బీసీ గురుకుల సొసైటీలో చదువుతున్న విద్యార్థి చనిపోతే తల్లిదండ్రులకు తక్షణమే రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపు ఉంటుంది. ప్రిన్సిపల్ పోస్టులను నూరుశాతం పదోన్నతులతో కాకుండా గతంలో మాదిరిగా 70 శాతం పదోన్నతుల ద్వారా, 30 శాతం ప్రత్యక్ష నియామకాల ద్వారా చేపట్టేందుకు ఆమోదం ముద్ర వేశారు.పదవీ విరమణ చేసిన ప్రిన్సిపాళ్లను ఎకడమిక్ కన్సల్టెంట్లుగా నియమించుకునేందుకు విధివిధానాలను రూపొందించాలి. గురుకుల పాఠశాలలకు డెస్క్‌టాప్ కంప్యూటర్లు, జూనియర్ కాలేజీలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల సరఫరాకు నిర్ణయం తీసుకున్నారు.


# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర




**టీ మీడియా జులై 26 ఆత్మకూరు:** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం కేంద్రంలోనవిద్యార్థుల్లో మాదకద్రవ్యాల పై చైతన్యం పెంపొందించడమే పోలీస్ లక్ష్యం.ఆత్మకూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో విద్యార్థులచే ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీమతి, సునిత రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూర్ ఆత్మకూరు సీఐ, శివకుమారు, పర్యవేక్షణలో పర్యావేక్షణలో ఆత్మకూరు ఎస్సై, జయన్న ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎంవీ రామన్ పాఠశాల విద్యార్థులతో కలిసి గాంధీ చౌక్‌లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ, శివకుమార్, ఆత్మకూరు ఎస్సై, జయన్న, ఎంవీ రామన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆత్మకూర్ పోలీస్ స్టేషన్, సిబ్బంది స్థానిక ప్రజలు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ జయన్న, ఆత్మకూర్ పోలీస్ శాఖ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు పోతాయ్‌రా..!

• ఇంటి పైకప్పు అంచున ఫోన్ చూస్తున్న బాలుడు.



**టీ మీడియా, జూన్ 26, ఢిల్లీ బ్యూరో :** ప్రస్తుత డిజిటల్ యుగంలో చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరి జీవితంలో మొబైల్ ఫోన్లు ఒక అంతర్భాగంగా మారిపోయాయి. అయితే, స్మార్ట్‌ఫోన్‌లకు బానిస కావడం ఎంత తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుందో హెచ్చరించే ఒక భయంకరమైన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన నెటిజన్లు తీవ్ర దిగ్భ్రాంతికి, ఆందోళనకు గురవుతున్నారు.వైరల్ అవుతున్న ఈ వీడియోలో ఒక చిన్నారి అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంలో కూర్చుని, ఏమాత్రం భయం లేకుండా మొబైల్ ఫోన్ వాడుతూ కనిపించాడు. సదరు బాలుడు ఒక భారీ భవనం పైకప్పు అంచున, గోడకు ఆనించి ఉంచిన ఒక సన్నని వెదురు కర్రపై ఊగుతూ కూర్చున్నాడు. ఆ ప్రదేశం చాలా ఎత్తులో ఉంది. ఒకవేళ అతడు కూర్చున్న కర్ర విరిగినా, లేదా ఒక్క క్షణం పట్టు తప్పి కిందపడినా ప్రాణాలు దక్కడం అసాధ్యం. కానీ, ఆ పిల్లవాడు ఏమాత్రం కంగారు పడకుండా, చుట్టుపక్కల ఏం జరుగుతుందో పట్టించుకోకుండా పూర్తిగా మొబైల్ స్క్రీన్‌పైనే దృష్టి కేంద్రీకరించాడు. కనీసం తాను ఎంత ఎత్తులో ఉన్నాననే స్పృహ కూడా లేకుండా ఫోన్ గేమ్‌లోనో లేదా వీడియోల్లోనో నిమగ్నమైపోవడం చూసేవారికి ఒళ్ళు గగుర్పొడిచేలా చేస్తోంది.